ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ) , MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు



జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 18-8-2025 సంపుటి : 1 సంచిక :66 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

## జగన్ కు సవాళ్లు విసిరారు... గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

### అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపలేరు

జూనియర్ ఎన్టీఆర్‌కు సపోర్ట్ చేస్తూ.. పవన్ కల్యాణ్ సినిమాపై రోజా విమర్శలు

"ఇవేమైనా ఈవీఎంలు అనుకున్నారా... మార్చివేసి మోసం చేయడానికి!

సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరించడానికి వీళ్లెవరు? పెద్ద ఎన్టీఆర్ అభిమానులు, చిన్న ఎన్టీఆర్ అభిమానులు అందరూ కూడా చిన్న ఎన్టీఆర్ సినిమాలు చూస్తారు.



టాలీవుడ్ కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు, ఆయన నటించిన వార్-2 సినిమా ఎలా ఆడుతుందో చూస్తామని అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించినట్టుగా వార్తలు రావడం... దాంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ మిగతా 2లో

## బీజేపీకో న్యాయం మాకో న్యాయమా?



ఎస్ఐఆర్ అసలు రంగును బయటపెడతాం: రాహుల్ గాంధీ

బీజేపీ చెప్పుచేతల్లో ఈసీ నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి ధ్వజమెత్తారు. మిగతా 2లో

## షరతుల్లేవ్.. తీసేయండి

### ఫొటో కనిపించేలా ఉంటే చాలు

గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ఉచితబస్సు హామీ మేరకు.. -స్త్రీ శక్తి- పేరుతో రాష్టంలో ఉచిత బస్సును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

ఈ పథకానికి సంబంధించి కొన్ని షరతులు విధించారు.

వీటి ప్రకారం.. ఘాట్ రోడ్లలో ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సర్వీసులు ఉండబోవని స్పష్టం చేశారు.



గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ఉచితబస్సు హామీ మేరకు.. -స్త్రీ శక్తి- పేరుతో రాష్ట్రంలో ఉచిత బస్సును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం సాయంత్రం సీఎం చంద్రబాబు స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగతా 2లో

## 'ఆ విషయంలో ఏపీ రెండో స్థానం'



2లో

- గంజాయి నిర్మూలన కోసం 'ఈగిల్ వ్యవస్థ' ను ప్రవేశపెట్టి ఉక్కుపాదం మోపుతున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.
- అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని నక్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేశారు.
- ఎన్డీయే ప్రభుత్వంలో పోలీసు శాఖకు అన్ని అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు.

## ఆ స్థాయి ఉంటేనే శత్రువుగా భావిస్తా..

### 'నా జీవిత ఆశయం అదే'..

### ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేస్తాను

### ఎవరినీ శత్రువుగా చూసే ఉద్దేశం లేదన్న రేవంత్ రెడ్డి

ఎవరో నచ్చలేదని ఈ అధికారాన్ని దుర్వినియోగం చేస్తే మూర్ఖత్వమే: రేవంత్ రెడ్డి

తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడకుండా. వ్యక్తిగత కారణాలతో ఎవరో నచ్చలేదని అధికారాన్ని దుర్వినియోగం చేస్తే అంతకంటే మూర్ఖత్వం ఉండదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

టీజీ జెన్కో ఆడిటోరియంలో వాక్కులమ్మ ప్రచురణ సంస్థ ద్వారా వెలువడిన "హసిత బాష్పాలు" (కావ్య రూపం) పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో అధికారాన్ని దుర్వినియోగం చేయబోనని. ఎవరినీ శత్రువుగా చూడనని ఆయన తేల్చి చెప్పారు.



తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని కొనియాడారు. ఉద్యమంలో ప్రజలకు ఎంతో మంది కవులు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. గూడ అంజన్న, దశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న ఇలా అనేక మంది ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.

తెలంగాణ అభివృద్ధి కోసం పాటు పడకుండా, వ్యక్తిగత కారణాలతో ఎవరో నచ్చలేదని అధికారాన్ని దుర్వినియోగం చేస్తే అంతకంటే మూర్ఖత్వం మిగతా 2లో

## మీరు నాకు పెద్దన్న'



- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి సూపర్ స్టార్ రజినీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.
- రజినీకాంత్ సినీ కెరీర్ లో 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కళ్యాణ్ శు భాకాంక్షలు తెలిపారు.
- "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నా ప్రియమైన సోదరుడు, రాజకీయ తుఫాన్ పవన్ కళ్యాణ్.. మీ ఆత్మీయ శుభాకాంక్షలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి సూపర్ స్టార్ రజినీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రజినీకాంత్ సినీ కెరీర్ లో 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మిగతా 2లో

## పుతిన్ ఆలోచన అదే.. రష్యాపై విరుచుకుపడిన జెలెన్ స్కీ

అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన భేటీ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు.



కీవ్: అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన భేటీ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## అమెరికా-భారత్ కలిసి ముందుకు సాగుతాయి

టారిఫ్‌ల ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి వ్యాఖ్య

భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మార్కో రుబియో



వాషింగ్టన్: అమెరికా-భారత్‌లు ఉమ్మడి దృక్పథంతో ఐక్యంగా ఉన్నాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తెలిపారు. ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను మిగతా 2లో

## మానవత్వాన్ని ఏఐ తుడిచిపెడుతుంది..

అది తెలివి మీరితే మనిషి విధించిన పరిమితులను అధిగమించేందుకు యత్నిస్తుంది

మాతృత్వ లక్షణాలను జోడించాలని పిలుపు



లాస్‌వేగాస్ : కృత్రిమ మేధ (ఏఐ) మానవత్వాన్ని తుడిచి పెట్టే ప్రమాదముందని ఏఐ గాడ్‌ఫాదర్ జెఫ్రీ హింటన్ హెచ్చరించారు. ఏఐపై శాశ్వత మానవ ఆధిపత్యాన్ని కొనసాగించడం మిగతా 2లో

## ఈ ఆడియో నాది కాదు... ఎన్టీఆర్ అభిమానులు బాధపడితే క్షమించాలి





- జూనియర్ ఎన్టీఆర్‌పై దూషణల ఆడియో కలకలం
- టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై మండిపడుతున్న ఎన్టీఆర్ అభిమానులు
- స్పందించిన అనంతపురం ఎమ్మెల్యే
- ఆ ఆడియోలో వాయిస్ తనది కాదని స్పష్టీకరణ
- స్థానిక రాజకీయ కుట్రలో భాగంగానే ఈ ప్రచారం అని ఆరోపణ మిగతా 2లో

జగన్ దేశానికి క్షమాపణ చెప్పాలి

స్వాతంత్ర్య దినోత్సవాన జాతీయ జెండాను ఎగరేయలేదని ఆరోపణ

ఇది స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడమేనని వ్యాఖ్య

జగన్ అహంకారంతోనే ఇలా ప్రవర్తించారని ధ్వజం

నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకలో మంత్రి లోకేశ్

కాబోయే దంపతులను ఆశీర్వదించిన మంత్రి

పాలకొల్లులో మంత్రికి గజమాలతో ఘన స్వాగతం

మంత్రి నారా లోకేశ్ ను సత్కరించిన రామానాయుడు

## జగన్ దేశాన్ని అవమానించారు... జాతికి క్షమాపణ చెప్పాలి

### జగన్ పై నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు

### సినిమాల్లో మహిళల పట్ల వివక్షను కట్టడి చేయాలి

వైసీపీ అధినేత జగన్ పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి పవిత్రమైన రోజున జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి జగన్ గైర్హాజరు కావడం దేశాన్ని మిగతా 2లో



## ఉన్మాదుల్లా టీడీపీ ఎమ్మెల్యేలు





- మహిళల్ని వేధించేందుకే టీడీపీ నేతలకు చంద్రబాబు ఎమ్మెల్యే పదవులు కట్టబెట్టారని వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి మంచ నాగ మల్లేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- మహిళల పట్ల టీడీపీ ఎమ్మెల్యేల దురాగతాలపై మంచ నాగ మల్లేశ్వరి స్పందించారు.
- 'ఎమ్మెల్యే కూన రవి కుమార్ మహిళ ఉద్యోగిని లైంగికంగా వేధించారు. మిగతా 2లో

# ఆ స్థాయి ఉంటేనే శత్రువుగా భావిస్తా..

ఉండదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. టీజీ జెన్కో ఆడిటోరియంలో వాక్కులమ్మ ప్రచురణ సంస్థ ద్వారా వెలువడిన "హసిత బాష్పాలు" (కావ్య రూపం) పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వల్లే ప్రజల సమస్యలను పరిష్కరించే అవకాశం తనకు లభించిందని ఆయన అన్నారు.తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను, నాలుగు కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో అధికారాన్ని దుర్వినియోగం చేయబోనని, ఎవరినీ శత్రువుగా చూడనని ఆయన తేల్చి చెప్పారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని అన్నారు.2006లో జెడ్పీటీసీ సభ్యుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నానని ఆయన గుర్తు చేశారు. గతంలో ఎటువంటి మంత్రి పదవి చేపట్టకుండానే నేరుగా ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యానంటే, భగవంతుడు తనపై ఏదో గురుతర బాధ్యతను ఉంచాడని విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు. అంబేద్కర్ చెప్పినట్లుగా, అభివృద్ధి అంటే కేవలం అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, పేదవాడు ఆత్మగౌరవంతో జీవించడమని ఆయన ఉద్ఘాటించారు.ఉద్యమం సమయంలో ఎంతోమంది సర్వం కోల్పోయారని రేవంత్ రెడ్డి అన్నారు. నిజమైన ఉద్యమకారుడు ఎప్పుడూ తాను ఉద్యమకారుడినని చెప్పుకోడని ఆయన అన్నారు. అందెశ్రీ, గద్దర్ లాంటి వారు ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు స్ఫూర్తినివ్వాలనే సంకల్పంతో పనిచేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.తెలంగాణ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని కొనియాడారు. ఉద్యమంలో ప్రజలకు ఎంతో మంది కవులు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. గూడ అంజన్న, దశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న ఇలా అనేక మంది ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.కొందరు నకిలీ ఉద్యమకారులు తామే ఉద్యమకారులమని చెప్పుకుంటూ తిరుగుతున్నారని విమర్శించారు. వారు అలా చెప్పుకొని తిరగడానికి కారణం.. నిజమైన ఉద్యమకారులు ఎవ్వరూ కూడా మేము ఉద్యమకారులం అని చెప్పుకోకవడం అని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నిజమైన ఉద్యమకారులంతా గర్వంగా చెప్పుకోవాలని.. మీ వల్లే తెలంగాణ వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో తాను ఎవరినీ శత్రువులుగా చూడను.. అలా చూడాలన్నా వాళ్ళకి ఆ స్థాయి ఉండాలని అన్నారు.ప్రపంచంలోనే ఒక గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్నదే తన జీవిత ఆశయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజల సమస్య పరిష్కరించడానికి తనకు ఒక అవకాశం వచ్చిందంటే శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు ఉన్నాయని భావిస్తానని చెప్పారు. టీజీ జెన్కో ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాక్కులమ్మ ప్రచురణ నుంచి వెలువడిన హసిత బాష్పాలు (కావ్యరూపం) పుస్తకాన్ని ఆవిష్కరించి, రచయిత శ్రీరామ్‌ని, అందెశ్రీ ని అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు."ఒక సాధారణ వ్యవసాయ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన నేను 4 కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయకుండా, ఎవరో నచ్చలేదని వారిపై ఈ అధికారాన్ని వినియోగిస్తే అంతకన్నా మూర?త్వం ఉండదు. నేను ఎవరినీ శత్రువుగా చూడను. నేను కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తా. 2006లో జెడ్పీటీసీ సభ్యుడిగా, 2007లో ఎమ్మెల్సీగా, 2009 ఎమ్మెల్యేగా, 2014లో ఎంపీగా, 2023 సీఎంగా.. తెలంగాణ ప్రజలు పెద్ద బాధ్యతను నా భుజాలపై పెట్టారు. ఏ హోదా నిర్వహించకుండానే, ఏ మంత్రి పదవి చేపట్టకుండానే ఈ పదవిలోకి వచ్చానంటే భగవంతుడు ఏదో బాధ్యత నాపై పెట్టాడని బలంగా నమ్ముతాను.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పేదవాడు ఆత్మగౌరవంతో తలెత్తుకుని బతకగలగాలి. సొంతింటి కల నిజమైనప్పుడే పేదవాడు ఆత్మగౌరవడంతో నిలబడగలుగుతాడు. అందుకోసమే తొలి విడతగా 4 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లను చేపట్టాం. సన్నబియ్యంతో అన్నం తింటున్నారంటే అది వారికి ఆత్మగౌరవం. ఈరోజు రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు రాక, మాకంటూ ఒక గుర్తింపు లేదని బాధ పడుతుంటే ప్రభుత్వం ఈరోజు రేషన్ కార్డులను అందిస్తోంది.నేనేమీ మీకన్నా గొప్పవాడిని కాదు. మీలో ఒకడిని. కవులు గూడ అంజన్న, దాశరథి కృష్ణమాచార్య, కాళోజీ నారాయణ రావు, అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న లాంటి ఎందరో మహానుభావులు ప్రజలను చైతన్య వంతులను చేయడంలో, తెలంగాణ సమాజానికి ఒక స్ఫూర్తిని నింపడంలో ఎంతగానో కృషి చేశారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరు. చాలా మంది ఉద్యమకారులు సర్వం కోల్పోయారు. ఆస్తులు, అంతస్తులు సర్వస్వం కోల్పోయారు. ఉద్యమకారులనే గొప్ప పదాన్ని మాకు మేము ఆపాదించుకోవడం సరికాదు. అందెశ్రీ, గద్దర్ లాంటి వారు ఏమీ ఆశించకుండా ప్రజలకు ప్రేరణ ఇవ్వాలన్న ఒక సంకల్పంతో వారు నడిచారు.దేశ స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే నా లక్ష్యం. అందుకోసం నిరంతరం కృషి చేస్తా.." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ పుస్తకావిష్కరణ మహోత్సవంలో ముఖ్యమంత్రి కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు, శ్రీరామ్ సర్, ప్రజా కవి అందెశ్రీ, డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, రామకృష్ణానందతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు

# పుతిన్ ఆలోచన అదే.. రష్యాపై విరుచుకుపడిన జెలెన్ స్కీ

ట్రంప్, పుతిన్ జరిపే చర్చల సఫలం కావు అంటూ వ్యాఖ్యలు చేశారు. యుద్ధాన్ని ముగించే ఉద్దేశ్యం పుతిన్‌కు లేదంటూ విమర్శలు చేశారు. అందువల్లే ఈ భేటీని పుతిన్ వ్యక్తిగత విజయంగా జెలెన్ స్కీ అభివర్ణిస్తున్నారు.అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్ మధ్య భేటీ జరుగుతున్న నేపథ్యంలో జెలెన్ స్కీ స్పందించారు. ఈ సందర్భంగా జెలెన్ స్కీ ట్విట్టర్ వేదికగా వీడియోలో మాట్లాడుతూ.. ఉక్రెయిన్ లేకుండా ట్రంప్, పుతిన్ చర్చలేంటి?. ఉన్నత స్థాయి చర్చలు జరుగుతున్న రోజున కూడా ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తున్నాయి. యుద్ధాన్ని ముగించే ఉద్దేశ్యం మాస్కోకు లేదని మరోసారి నిరూపితం అయ్యింది. యుద్ధానికి సరైన ముగింపు ఎలా సాధించాలనే దానిపై ఉక్రెయిన్.. వాషింగ్టన్, యూరోపియన్ మిత్రదేశాలతో చర్చలు జరుపుతోంది. ఆయా దేశాలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తోంది. యుద్ధాన్ని ముగించడానికి ఉక్రెయిన్ సాధ్యమైనంత పనిచేయడానికి సిద్ధంగా ఉంది. మేము అమెరికా నుండి బలమైన స్థానాన్ని ఆశిస్తున్నాము' అని చెప్పుకొచ్చారు.

## అమెరికా-భారత్ కలిసి ముందుకు సాగుతాయి

పరిష్కరించుకుంటూ మెరుగైన భవిష్యత్తు కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై భారీగా టారిఫ్‌లను విధించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న భారత ప్రజలకు అమెరికా తరపున, వ్యక్తిగతంగా మార్కో రుబియో శుక్రవారం శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతియుత, సౌభాగ్యవంత, భద్రత కలిగిన ఇండో%-%పసిఫిక్ లక్ష్యానికి ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మానవత్వాన్ని ఏఐ తుడిచిపెడుతుంది..

సాధ్యమవుతుందనే వాదనను ఏఐ గాడ్‌ఫాదర్ జెఫ్రీ హింటన్ తిరస్కరించారు. ఎప్పుడైతే ఏఐ సిస్టమ్స్ మానవుల కన్నా అధిక తెలివితేటలు గలవి అవుతాయో, అప్పుడు అవి మనిషి విధించిన పరిమితులను అధిగమించేందుకు మార్గాలను అన్వేషించగలుగుతాయని చెప్పారు. ఏఐని వినయ, విధేయతలు కలిగిన దానిగా ఉంచేందుకు చేసే ప్రయత్నాలు అంతిమంగా విఫలమవుతాయన్నారు. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత దాన్ని సృష్టించిన మనుషుల కన్నా ఎక్కువగా అడ్వాన్స్‌డ్ ఏఐకి ఉంటుందని తెలిపారు. లాస్ వెగాస్‌లో ఇటీవల జరిగిన ఏఐ4 సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఏఐ సిస్టమ్స్‌కు మాతృత్వాన్ని జోడించడం వల్ల మానవుల పట్ల సంరక్షణ, పరిరక్షణ దృష్టితో చూసే విధంగా వాటికి మార్గదర్శనం చేయవచ్చునని తెలిపారు. హింటన్ డీప్ లెర్నింగ్ టెక్నాలజీస్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ఏఐ అంతిమంగా మానవుడి అంతానికి దారి తీసే అవకాశం 10-20 శాతం ఉందని గతంలో చెప్పారు. ప్రస్తుతం పారిశ్రామిక రంగం ఏఐ సిస్టమ్స్‌ను కట్టుదిట్టమైన మానవ నియంత్రణలో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీనిని హింటన్ సవాల్ చేస్తున్నారు. మానవ మేధాశక్తిని మెషిన్స్ అధిగమిస్తే మానవ నియంత్రణలో వాటిని పని చేయించడానికి చేసే ప్రయత్నాలు నిష్ఫలమవుతాయని ఆయన వాదిస్తున్నారు. హింటన్ హెచ్చరికలకు బలం చేకూరడానికి కారణం ఏమిటంటే, ఓ ఏఐ సిస్టమ్ ఓ ఇంజినీరును బెదిరించే ప్రయత్నం చేసింది. భవిష్యత్తులో ఏఐ మోడల్స్‌లో కూడా ఈ విధంగా మోసం చేయడం, తనను తాను కాపాడుకోవడం వంటి లక్షణాలు ఉంటాయని భావిస్తున్నారు.

## 'ఆ విషయంలో ఏపీ రెండో స్థానం'

గంజాయి నిర్మూలన కోసం 'ఈగిల్ వ్యవస్థ' ను ప్రవేశపెట్టి ఉక్కుపాదం మోపుతున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని నక్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వంలో పోలీసు శాఖకు అన్ని అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలన కోసం 'ఈగిల్ వ్యవస్థ' ను ప్రవేశపెట్టి ఉక్కుపాదం మోపుతున్నామని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధుల కింద ?2.5 కోట్లు కేటాయించిన హెటిరో సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.వచ్చే నెల రోజుల్లోనే పోలీసు విభాగానికి కొత్త వాహనాలు అందజేస్తామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సీసీటీవీ కెమేరాల ఏర్పాటు జరుగుతోందని వివరించారు. మహిళలకు భద్రత, భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు.

## మీరు నాకు పెద్దన్న'

పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించిన రజినీకాంత్.. "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నా ప్రియమైన సోదరుడు, రాజకీయ తుఫాన్ పవన్ కళ్యాణ్.. మీ ఆత్మీయ శుభాకాంక్షలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. దేవుని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలి" అని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.ఈ క్రమంలో పవన్ కళ్యాణ్‌ను తలైవా 'పొలిటికల్ తుఫాన్' అని పేర్కొనడం పోస్టులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ తరుణంలో తనకు కృతజ్ఞతలు చెబుతూ సూపర్ స్టార్ రజినీకాంత్ చేసిన ట్వీట్ పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాజాగా స్పందించారు. ప్రియమైన పెద్దన్న రజినీకాంత్.. పెద్దన్న సమానులైన మీకు నమస్కారాలు. మీ ఆప్యాయతతో కూడిన మాటలకు, ఆశీర్వాదాలకు నేను నిజంగా కృతజ్ఞుడను అని తెలిపారు. మీ కీర్తి పెరగాలి, మరిన్ని విజయాలు సాధించాలని మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అని పవన్ కల్యాణ్

## చంద్రబాబు స్క్రిప్ట్‌నే రేవంత్ వినిపించారు

లేదని చెప్పడం అంటే బనకచర్లకు మద్దతు ప్రకటించడమేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం నుంచి 240 టీఎంసీలకు పైగా నీళ్లను వాడుతున్నామని చెప్పాల్సిందని, ఇది చెప్పలేదు అంటే బనకచర్లకు అనుమతిస్తున్నట్లే అని స్పష్టమవుతుందన్నారు. బనకచర్ల కట్టి తీరుతామన్న చంద్రబాబుకు అనుకూలంగానే.. కాళేశ్వరంలో మాకు నీళ్లు అవసరం లేదు అన్నట్లు ఉందని ఆరోపించారు.ఇది ముమ్మాటికీ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికేనని అన్నారు. రేవంత్ చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌ని ఇక్కడ వినిపించారని విమర్శించారు. బనకచర్లకు అనుమతులు రావాలంటే కాళేశ్వరంను రికార్డ్‌లో నుంచి మాయం చేయాలనే కుట్ర జరుగుతుందన్నారు. చంద్రబాబు కుట్రలో భాగంగానే ఇక్కడ రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఉన్న నందిమేడారం, కన్నేపల్లి గాయత్రి పంప్ హౌస్‌లను ప్రారంభించారంటే.. కాళేశ్వరం ప్రాజెక్టు అంతా బాగున్నట్లే కదా అని అన్నారు.

## ఈ ఆడియో నాది కాదు... ఎన్టీఆర్ అభిమానులు బాధపడితే క్షమించాలి

సోషల్ మీడియాలో తన పేరుతో వైరల్ అవుతున్న వివాదాస్పద ఆడియో క్లిప్‌పై అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ స్పందించారు. సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌ను దూషిస్తున్నట్లుగా ఉన్న ఆ ఆడియోతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తేల్చిచెప్పారు. అది తన గొంతు కాదని, స్థానిక రాజకీయాల్లో తనపై గిట్టనివారే ఇలాంటి దుష్ప్రచారానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.ఈ వివాదంపై దగ్గుపాటి ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. "సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఆడియో రికార్డు నాది కాదు. స్థానిక రాజకీయాల్లో భాగంగా కొందరు నాపై కుట్ర పన్నారు. నాకు చిన్నప్పటి నుంచి నారా, నందమూరి కుటుంబాల పట్ల ఎంతో గౌరవం, అభిమానం ఉన్నాయి," అని ఆయన వివరించారు.ఈ ఆడియో వల్ల జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల మనోభావాలు దెబ్బతిని ఉంటే, తన తరపున మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నానని ఆయన వినమ్రంగా తెలిపారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని ఆయన కోరారు.

## ఉన్మాదుల్లా టీడీపీ ఎమ్మెల్యేలు

మహిళల్ని వేధించేందుకే టీడీపీ నేతలకు చంద్రబాబు ఎమ్మెల్యే పదవులు కట్టబెట్టారని వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి మంచ నాగ మల్లేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళల పట్ల టీడీపీ ఎమ్మెల్యేల దురాగతాలపై మంచ నాగ మల్లేశ్వరి స్పందించారు.'ఎమ్మెల్యే కూన రవి కుమార్ మహిళ ఉద్యోగిని లైంగికంగా వేధించారు. పనులు కావాలంటే తమ కోరికలు తీర్చాలని మహిళలను టీడీపీ ఎమ్మెల్యేలు వేధిస్తున్నారు. దళిత మహిళ ఉద్యోగిని అని చూడకుండా అందరి ముందు అవమానించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ వల్ల ఓ మహిళ ఆత్మహత్యకు చేసుకుంది.

## ఈసీ వివరణ వింటుంటే నవ్వొస్తోంది: జైరాం రమేశ్

బీహార్ ఓటర్ల జాబితా సవరణలో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇచ్చిన వివరణను ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈసీఐ వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, వారి వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని ఎద్దేవా చేసింది. ఎన్నికల సంఘం అసమర్థత, పక్షపాత వైఖరితో పూర్తిగా బట్టబయలైందని ఆరోపిస్తూ దాడిని మరింత ఉధృతం చేసింది.నేడు ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగిందని, తాము రాజ్యాంగబద్ధంగా పనిచేసే స్వతంత్ర సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలు తెలిపేందుకు ఇంకా 15 రోజుల సమయం ఉందని, రాజకీయ పార్టీలు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు. తమను ఎవరూ భయపెట్టలేరని ఆయన వ్యాఖ్యానించారు.సీఈసీ ప్రెస్ మీట్ ముగిసిన కొద్ది నిమిషాల్లోనే కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా ఎదురుదాడికి దిగారు.

# జగన్ దేశాన్ని అవమానించారు... జాతికి క్షమాపణ చెప్పాలి

అవమానించడమేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "స్వాతంత్ర్య దినోత్సవం నాడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయకపోవడం కేవలం అహంకారం మాత్రమే కాదు, మన దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రంగా అవమానించడం" అని వ్యాఖ్యానించారు. జగన్ చర్య, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలకు విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు.జగన్ తన వైఖరితో దేశ గౌరవాన్ని కించపరిచారని ఆరోపించిన లోకేశ్, ఈ చర్యకు గాను ఆయన తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సినిమాలు, సీరియళ్లలో మహిళల పట్ల వివక్షను కట్టడి చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. లింగ వివక్ష, అవమానకరమైన సంభాషణలను నియంత్రించాలన్నారు.ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. మహిళల పట్ల గౌరవం నిజమైన నాగరిక సమాజానికి పునాది అని తెలిపారు. పిల్లలు చూసే విధంగా సినిమాలు, సీరియళ్లు రూపొందాలన్నారు. ఇంట్లో తెరపై చూసేదే వారు నేర్చుకునే అవకాశముందని వివరించారు.రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని ఎస్ కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకలో పాల్గొని కాబోయే దంపతులు శ్రీజ, పవన్ లను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొనేందుకు పాలకొల్లు చేరుకున్న మంత్రి నారా లోకేశ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, నాయకులు గజమాలతో ఘనస్వాగతం పలికారు.మంత్రి నారా లోకేశ్ ను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నర్సాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పొత్తూరి రామాంజనేయ రాజు, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.దఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి దేశానికి క్షమాపణ చెప్పాలని మంత్రి లోకేష్ డిమాండ్ చేసారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మన త్రివర్ణ పతాకాన్ని జెండా ఎగరవేయకపోవడం కేవలం అహంకారం మాత్రమే కాదు, మన దేశ స్వాతంత్ర్య సమరానికి తీవ్రమైన అవమానం అని మండిపడ్డారు.ఆయనకి ప్రజలు ఎలాగూ గుర్తు లేరు, ఇండిపెండెన్స్ డే కూడా గుర్తులేదా అని నిలదీశారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైతే మాత్రం స్వాతంత్ర్య దినోత్సవం ఎలా మర్చిపోతారని ప్రశ్నించారు.దేశ స్వాతంత్ర్యాన్ని అవమానించిన జగన్ యావత్ భారత దేశానికి క్షమాపణ చెప్పాలని లోకేష్ తో సహా కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. కాగా నిన్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగన్ ఎలాంటి కార్యక్రమాలకు హాజరు కాకుండా ఇంటికే పరిమితం అయ్యారు.ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదన్నారు.ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసిన కేటీఆర్.. ఫార్మా సిటీ భూములను రియల్ ఎస్టేట్ కోసం వాడలేరని అసెంబ్లీలోనే రెండేళ్ల క్రితం హెచ్చరించానన్నారు. విజన్ లేని రేవంత్ వలన ప్రజాధనం వృధా అయ్యిందన్నారు. వేల కోట్ల రూపాయల ఫార్మా సిటీ పెట్టుబడులు వెనక్కి పోయాయి. లక్షల ఉద్యోగాల కల్పన ఆగిపోయింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఫార్మాసిటీకి భూములు ఇచ్చిన రైతన్నలు మోసపోయారంటూ కేటీఆర్ చెప్పుకొచ్చారు.గత కేసీఆర్ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హైదరాబాద్ ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారంటూ కేటీఆర్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20 వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారుచేసిందన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీ కి భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.కేవలం తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రజాధనం వృధా అవుతుందని ఆయన ఆరోపించారు. ఫార్మా సిటీ కోసం భూములిచ్చిన రైతులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హైదరాబాద్ ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు.

## జగన్ కు సవాళ్లు విసిరారు... గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

భగ్గుమనడం తెలిసిందే. ఎన్టీఆర్ అభిమానులు అనంతపురంలో ఎమ్మెల్యే ప్రసాద్ ఫ్లెక్సీలు ధ్వంసం చేయడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై వైసీపీ మహిళా నేత రోజా స్పందించారు. "ఇవేమైనా ఈవీఎంలు అనుకున్నారా... మార్చివేసి మోసం చేయడానికి! సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరించడానికి వీళ్లెవరు? పెద్ద ఎన్టీఆర్ అభిమానులు, చిన్న ఎన్టీఆర్ అభిమానులు అందరూ కూడా చిన్న ఎన్టీఆర్ సినిమాలు చూస్తారు. వీళ్లు (టీడీపీ ఎమ్మెల్యే ప్రసాద్) చిన్న ఎన్టీఆర్ సినిమాలు ఆపేస్తాం అని బెదిరించడం చూస్తుంటే, అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపేస్తాం అన్నంత హాస్యాస్పదంగా ఉంది. సినిమా బాగుంటే ఎవరూ ఏం చేయలేరు, ఎవరూ అడ్డుకోలేరు. సినిమా బాగాలేకపోతే ఎవరూ ఆడించలేరు. హరిహర వీరమల్లు విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. ఎమ్మెల్యేలు తలకిందులుగా తపస్సులు చేసి, టికెట్లు ఫ్రీగా ఇస్తే కూడా వాళ్ల అభిమానులే థియేటర్లకు రాలేక ఏడుస్తూ ఆ సినిమాను ఎలా తిట్టారో మనం కళ్లారా చూశాం. ఇప్పటికైనా వాళ్లు తెలుసుకోవాల్సింది... రాజకీయాలు రాజకీయల్లా చేయండి. సినిమాల విషయం సినిమావాళ్లు చూసుకుంటారు. సినిమా ఫంక్షన్లలో జగన్ ను తిట్టడం, సవాళ్లు విసరడం చేస్తే... గేమ్ చేంజర్, హరిహరవీరమల్లు వంటి సినిమాలు ఏమయ్యాయో మనం కళ్లారా చూశాం. కాబట్టి, సినిమాను రాజకీయాన్ని మిక్స్ చేయొద్దు. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లో లేరు... ఆయన సినిమాలు చేసుకుంటున్నారు. ఆయన సినిమాలు ఎలా హిట్టవుతున్నాయి, ఆయన పెర్ఫార్మెన్స్ కు ఇంటర్నేషనల్ లెవల్లో ఏ విధంగా అవార్డులు వస్తున్నాయి అనేది మనం చూస్తూనే ఉన్నాం. కానీ, మైక్ లు ఉన్నాయని, పచ్చ చానళ్లు ఉన్నాయని, తాము ఏం చెప్పినా వేస్తారని అనుకుంటే... చూసే జనం నవ్వుతారు" అంటూ రోజా పేర్కొన్నారు.జూనియర్ ఎన్టీఆర్ కు సపోర్ట్ చేస్తూ.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా తీవ్ర విమర్శలు చేశారు.ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆడియో క్లిప్‌పై స్పందించారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాజకీయాల్లో లేని వారిపై ఇంత అసభ్యంగా మాట్లాడటాన్ని ఎవరూ సమర్థించరు అని మండిపడ్డారు.సినిమాలు, రాజకీయాలను వేరు వేరుగా చూడాలని చెప్పారు. సినిమాలు బాగుంటే ఎవరూ ఆపలేరు.. జూనియర్ ఎన్టీఆర్ సినిమాలో విషయం ఉంటే తప్పకుండా జనాలు వెళ్తారు.. చూస్తారు..ఎవరు ఆపినా ఆగరు అని అన్నారు. ఎమ్మెల్యేలంతా ప్రత్యేకంగా చొరవ తీసుకున్నా కూడా పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రాన్ని చూడలేదు. నచ్చకపోతే ఎంత బలవంత పెట్టినా చూడరు.. నచ్చితే ఎవరు అడ్డుకోలేరు అని అన్నారు. కాగా, ఆడియో క్లిప్ వైరల్ కావడంతో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా వీడియో విడుదల చేశారు. ఆ ఆడియో తనది కాదని, ఇది రాజకీయ కుట్ర అని దగ్గుపాటి ప్రసాద్ ఖండిస్తూ అభిమానులను శాంతింపజేయడానికి క్షమాపణలు తెలిపారు.

# షరతుల్లేవ్.. తీసేయండి

అయితే.. ఈ పథకానికి సంబంధించి కొన్ని షరతులు విధించారు. వీటి ప్రకారం.. ఘాట్ రోడ్లలో ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సర్వీసులు ఉండబోవని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు కూడా చెప్పారు. ఇక, బస్సులో ప్రయాణించే సమయంలో మహిళలు ఆధార్ సహా.. ఇతర గుర్తింపు కార్డులను ఒరిజినల్‌వే చూపించాలని పేర్కొన్నారు.ఈ నిబంధనలతోనే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అయితే.. శనివారం ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు మహిళలు జోరుగా ప్రయాణించారు. ఈ సమయంలో చాలా మంది ఒరిజినల్ గుర్తింపు కార్డులు లేకుండానే బస్సులు ఎక్కారు. కేవలం జిరాక్సులు, లేదా ఫోన్లలో ఉన్న డిజిటల్ గుర్తింపు కార్డులను చూపించారు. వీటిని కండెక్టర్లు అనుమతించలేదు. దీంతో మహిళలు వీటిని కూడా అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందింది. అలానే.. ఘాట్ రోడ్లలో ప్రయాణించే బస్సుల్లో ఉచితం లేదన్న విషయం తెలియక.. మన్యం సహా.. పార్వతీపురం, లోతుగడ్డ, లంబసింగి తదితర ప్రాంతాల్లో గిరిజనులు ఇబ్బంది పడ్డారు. ఈ విషయాలు కూడా ఉన్నతాధికారులకు చేరాయి.మొత్తంగా ఏ నిబంధనలు పెట్టారో.. అవే సమస్యగా మారాయి. మిగిలిందంతా హ్యాపీగానే సాగిపోయింది. మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇక, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించిన ఈ స్త్రీ శక్తి ఉచిత బస్సు వ్యవహారంపై శనివారం రాత్రి 10 గంటల సమయంలో సీఎం చంద్రబాబు తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. 30 గంటల్లో జరిగిన వ్యవహారాలను మహిళల ఫీడ్ బ్యాక్‌ను కూడా తెలుసుకున్నారు. మొత్తంగా 12 లక్షల మంది మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారని అధికారులు వివరించారు. అదేసమయంలో తమకు ఎదురైన సమస్యలు, మహిళల డిమాండ్లను కూడా సీఎం ముందు పెట్టారు. వీటిపై స్పందించిన సీఎం.. వెంటనే కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇక, నుంచి ఘాట్ రోడ్లలో ప్రయాణించే బస్సుల్లోనూ మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించాలని సీఎం ఆదేశించారు. అయితే, తిరుమల, అన్నవరం వంటి ఆలయాల ఘాట్ రోడ్ల విషయంలో మాత్రం ఆలయ బోర్డులు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో ఎక్కడ ఘాట్ ఉన్నా ఉచితంగా అనుమతించాలని సీఎం ఆదేశించారు. ఇక, గుర్తింపు కార్డులు ఒరిజినల్‌వి లేకపోయినా.. జిరాక్స్ కాపీలను అనుమతించేలా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫొటో కనిపించేలా ఉంటే వాటిని కూడా అనుమతించవచ్చని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో మొత్తంగా ఇప్పటి వరకు ఉన్న నిబంధనలను దాదాపు తీసేసినట్టు అయింది. ఇది మహిళలకు మరింత సంతోషం కలిగించే చర్యగా సీఎం చంద్రబాబు చెప్పారులేకుండా చూడాల్సింది పోయి బురద రాజకీయాల కోసం..కృష్ణ గోదావరి నదుల వరద నీటికి సముద్రంలోకి వదులుతున్నారని మండిపడ్డారు.

# బీజేపీకో న్యాయం మాకో న్యాయమా?

బీజేపీ చెప్పుచేతల్లో ఈసీ నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి ధ్వజమెత్తారు. ఈసీ ఓట్ల చోరీచేస్తోందని ఆరోపించారు.నేను ప్రెస్ మీట్ పెడితే అడివిట్ అడుగుతున్న ఈసీ.. బీజేపీ నేతలు ప్రెస్ మీట్ పెడితే మాత్రం అఫిడవిట్ కోరడం లేదని విమర్శలు గుప్పించారు. ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో చేపట్టిన ఎస్ఐఆర్, ఓటు చోరీకి వ్యతిరేకంగా ఇవాళ బిహార్ లోని సాస్రామ్ లో ఓట్ అధికార్ యాత్ర ప్రారంభించిన రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మాట్లాడారు. బిహార్ లో చేస్తున్న ఎస్ఐఆర్ అసలురంగును బయటపెడతామన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఓటు చోరీ జరుగుతోందని దీన్ని అడ్డుకుని తీరుతామన్నారు.కర్ణాటకలోని మహదేవ్ పూరలో లక్ష ఓట్లు చోరీకి గురయ్యాయి. మహారాష్ట్రలో కోటి మంది కొత్త ఓటర్లను సృష్టించారు. బిహార్ లోనూ ఓటు చోరీకి పాల్పడి అక్రమంగా గెలవాలని బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఈసీని వీడియో క్లిప్పింగ్ లు అడిగినా ఇవ్వడం లేదని ఆరోపించారు. పేదల దగ్గరున్న బలం ఓటు ఒక్కటేనని మీ ఓట్లను దొంగిలించి, ఎన్నికల్లో గెలిచి దేశ సంపదను సంపన్నులకు అందిస్తారన్ని ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసమే తాము ఈ పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. కులగణనపై మోడీ చేసిన ప్రకటనలో నిబద్ధత లేదనీ కులగణన చేయాలని మేం పార్లమెంట్ లో పట్టుబట్టాం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని బద్దలు కొడతామన్నారు. బీహార్‌లో ఓట్ల చోరీ జరిగిందని మరోసారి స్పష్టం చేశారు ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ద్వారా ఉన్న ఓటర్లను తొలగించి కొత్త వారిని చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాష్ట్రాల లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, దేశం ఎక్కడ ఓట్ల చోరీ జరిగినా అడ్డుకుంటామని రాహుల్ గాంధీ హెచ్చరించారు. బీజేపీ నేతలు ప్రెస్‌మీట్ పెడితే ఈసీ అఫిడవిట్ అడగలేదని, తాను ప్రెస్‌మీట్ పెడితే అఫిడవిట్ ఈసీ అడుగుతోందని విమర్శించారు. ఓటర్ల డేటాను అడిగినా ఈసీ ఇంతవరకూ ఇవ్వలేదని ధ్వజమెత్తారు రాహుల్. మీ ఓట్లను దొంగిలించి.. ఎన్నికల్లో గెలిచి దేశ సంపదను సంపన్నులకు అందిస్తున్నారని మండిపడ్డారు. బీహార్‌లో చేస్తున్న ఎస్ఐఆర్ అసలు రంగు బయటపెడతామని రాహుల్ హెచ్చరించారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం( ఆగస్టు 15వ తేదీ) మరోసారి విచారించిన సుప్రీంకోర్టు.. ఎన్నికల సంఘం ఏదైతే ఓటర్లను తొలగించామని చెప్పిందో.. ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలని పేర్కొంది ధర్మాసనం.

# చంద్రుగొండ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



గాయత్రి వార్తలు
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చంద్రుగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన బాధితులకు ఈ సహాయం ప్రభుత్వం నుంచి అందించబడిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెండాలపాడు గ్రామంలో పర్యటించి పూర్తి అయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు, ఇతర ఉన్నతాధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్థులకు అవసరమైన సూచనలు చేశారు.

# 90% సబ్సిడీతో గొర్రెలు, మేకలు, కోళ్లు : ఎమ్మెల్యే జారే



గాయత్రి వార్తలు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం ఆర్ ఓ ఆర్ పట్టా పొందిన రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో గొర్రెలు, మేకలు, కోళ్లు ఇస్తుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. చంద్రుగొండ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్

**- జిల్లా అధ్యక్షునిగా తుమ్మ కృష్ణ ఏకగ్రీవం**



గాయత్రి వార్తలు
భారత్ జయహో సిద్దిపేట జిల్లా తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల పేతెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా తుమ్మ కృష్ణ ఏకగ్రీవంరెంట్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షులుగా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన తుమ్మ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీజేఆర్ భవనంలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో నియామక పత్రాన్ని ప్రధాన కార్యదర్శి శ్రీరాములు వెంకటేశ్వర్లు మీదుగా అందజేశారు. జిల్లాలోని వివిధ గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీజేఆర్ భవనంలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో నియామక పత్రాన్నిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాములు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. జిల్లాలోని వివిధ గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సుండుపల్లె నుండి హెడ్ కానిస్టేబుల్ సాధక్ అలీ బదిలీ

**- ఉన్నతాధికారులు మందలింపు**
**- సమగ్ర విచారణకు ఉన్నతాధికారులు ఆదేశాలు**

గాయత్రి వార్తలు
శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ర్యాలీని ఆపి, ఆంధ్రజ్యోతి విలేఖరి తో వాగ్వాదానికి దిగి బెదిరించిన హెడ్ కానిస్టేబుల్ సాదక్ అలీని ఉన్నత అధికారులు సుండుపల్లి నుండి జిల్లా కేంద్రానికి బదిలీ చేశారు. ఈ



సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ను మందలించారు. దేశం మీద ఎంతో గౌరవంతో వందలాది మంది విద్యార్థిని విద్యార్థులు 500 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించడాన్ని అడ్డుకోవడం, స్వాతంత్ర సమరంలో అమరులైన మహానుభావుల పాటలు ఆపేయాలని ఆదేశించడం అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించడం ఏమిటని ఉన్నతాధికారులు మందలిచ్చారు.

# రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి

**-వెంటనే రైతులకు సరిపడా యూరియా అందించాలి**
**-బిజెపి, కాంగ్రెస్ ఎంపీలు ఉండి కూడ ఏం లాభం లేదు**
**-కాళేశ్వరం నుండివెంటనే నీళ్లను కాలువలకు వదలాలి**
**-స్థానిక సంస్థల ఎన్నికలను జరుపలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది**
**-గజ్వేల్ లోని రైల్వే రేక్ పాయింట్ ను వెంటనే పునరుద్ధరించాలి**
**-ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి**
**- తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

గాయత్రి వార్తలు
రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతుంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల పదహారు మంది ఎంపీలు



ఏంచేస్తున్నారని, ఎద్దు ఏడ్చిన ఎవసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని, రేవంత్ రెడ్డి రాష్ట్ర పరిపాలన చేయరాని సవుట దద్దమ్మ అని, దేశ, రాష్ట్ర ప్రభుత్వాలపై వంటేరు ప్రతాప్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి నియోజకవర్గ బిఆరెస్ శ్రేణులు, రైతులతో కలిసి సరిపడ యూరియా, ఎరువులకు రేక్ పాయింట్ ను పునరుద్ధరించాలని రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతుందని, స్థానిక ఎన్నికలు జరుపలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతుంటే పార్లమెంట్ లో స్పందించని బీజేపీ, కాంగ్రెస్ పదహారు మంది ఎంపీలు ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు సరిపడా యూరియా అందించక పోతే రాజీవ్ రహదారిని పూర్తిస్థాయిలో దుద్దెడ నుండి వంటిమామిడి వరకు దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అలాగే నియోజకవర్గంలో రేక్ పాయింట్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నుండి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ జలాశయాలను నింపి కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో పర్యటించకుండా రైతులే అడ్డుకుంటారని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో రైతులకు సాగునీరుని అందించి, సరైన సమయంలో ఎరువులను అందించిన ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు మాదాసు శ్రీనివాస్, బట్టు అంజిరెడ్డి, జుబేర్ పాషా, బెండ మధు కళ్యాణ్కర్ నర్సింగరావు, పలు మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

గాయత్రి వార్తలు
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఉదయం చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు.

**కలెక్టర్ మాట్లాడుతూ**
ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభాస్థల నిర్మాణం, వేదిక రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని



సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉన్నత ప్రమాణాలతో ఉండాలని, ఎక్కడా చిన్నపాటి లోపం చోటుచేసుకోకుండా శాఖల అధికారి స్థాయి నుండి ఫీల్డ్ స్థాయి సిబ్బంది వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ**
ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు.

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ**
ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బెండాలపాడు గ్రామంలో జరిగే సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- బిఆర్ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర నాయకులు జుబేర్ పాషా**

గాయత్రి వార్తలు
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో నియోజకవర్గ బిఆరెస్ నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు, రైతులతో కలిసి బిఆర్ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర నాయకులు జుబేర్ పాషా రైతులకు సరిపడ యూరియా అందించడం లేదని రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతుందని, స్థానిక ఎన్నికలు జరుపలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రాష్ట్రంలో రైతు



వ్యతిరేక పాలన సాగుతుంటే పార్లమెంట్ లో స్పందించని బీజేపీ, కాంగ్రెస్ పదహారు మంది ఎంపీలు ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు సరిపడా యూరియా అందించక పోతే రాజీవ్ రహదారిని పూర్తిస్థాయిలో దుద్దెడ నుండి వంటిమామిడి వరకు దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అలాగే నియోజకవర్గంలో రేక్ పాయింట్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నుండి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ జలాశయాలను నింపి కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో పర్యటించకుండా రైతులే అడ్డుకుంటారని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో రైతులకు సాగునీరుని అందించి, సరైన సమయంలో ఎరువులను అందించిన ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ నాయకులు, పలు మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ గోపికృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గాయత్రి వార్తలు
మన సంప్రదాయ పండుగలు సమాజానికి ఐకమత్యాన్ని తెస్తాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గోపికృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు భక్తులు తరలివచ్చారు. ఆలయం నలుమూలలా పూలదండలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు ఘనంగా పూజలు, భజనల్లో పాల్గొని స్వామి కీర్తనలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మన సంప్రదాయ పండుగలు సమాజానికి ఐకమత్యాన్ని తెస్తాయని, ఉత్సవాలు భక్తి భావనను పెంచడమే కాకుండా, సామాజిక సౌభ్రాతృత్వానికి వేదికలు అవుతాయన్నారు. యువత ఈ విలువలను కాపాడి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను, ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. భక్తులు ఘనంగా పూజలు, భజనల్లో పాల్గొని స్వామి కీర్తనలతో ఆ ప్రాంతాన్ని మారుమ్రోగించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాముల యాదవ్, ఎం.బి.కృష్ణ యాదవ్, జేమ్మిగడ్డ గోపి కృష్ణ యాదవ్ సంఘం వ్యవస్థాపక సభ్యులు రమేష్ యాదవ్, తిరుమలయ్యయాదవ్, సలహాదారులు కనుక ప్రసాద్ యాదవ్, పరమేష్ యాదవ్, రాములు యాదవ్, కనకయ్య యాదవ్, అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, నర్సింహులు యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, కార్యనిర్వక కార్యదర్శి వెంకటయ్య యాదవ్, సంయుక్త కార్యదర్శులు కనకయ్య యాదవ్, అశోక్ యాదవ్ కోశాధికారి శివ శంకర్ కుమార్ యాదవ్ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# వెంకీ, త్రివిక్రమ్ కాంబో పూజా కార్యక్రమాలతో ప్రారంభం


'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు- ప్రకటించాడు. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు- తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు- చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

# బిపాసాపై గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్

## క్షమాపణలు చెప్పిన మృణాల్ ఠాకూర్



మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్ తో డేటింగ్ అంటూ వార్తల్లోకి ఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ- ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్ స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లాడానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు- ఒప్పుకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పుడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పుగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయసులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సె-టైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటు-ందని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీ-లు మృణాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది. దెబ్బకు మృణాల్ దిగొచ్చి సారీ చెప్పింది.



# రజనీ మాస్ పవర్ తొరోజు వసూళ్లు అదుర్స్

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం కూలీ, రజినీ మాస్ పవర్ తోడవడంతో మొదటి రోజు వసూళ్లు అదరగొట్టింది. మొదటి రోజు కలెక్షన్స్ పరంగా చూస్తే రజినీకాంత్ కూలీ మూవీకి ఇండియాలో రూ. 65 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చాయి. ఇందులో తమిళ్ నుంచి రూ. 45 కోట్లు, తెలుగు నుంచి రూ. 15 కోట్లు, హిందీలో రూ. 4 కోట్లకు పైగా వచ్చినట్టు- ట్రేడ్ అంచనా వేసింది. అయితే కూలీ మేకర్స్ అయిన సన్ పిచర్స్ రూ. 151 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్టు- అఫీషియల్ గా ప్రకటించింది. ఈ వసూళ్లతో మరో రికార్డు క్రియేట్ చేసాడు రజనీ. ఇప్పటి వరకు తమిళ సినిమా చరిత్రలో మొదటి రోజు హయ్యెస్ట్ గ్రాస్ కలక్షన్స్ రాబట్టిన సినిమాగా కూలీ రికార్డ్ సొంతం చేసుకుంది. రజనీకాంత్ రికార్డ్స్ క్రియేట్ చేయడమే కాదు రికార్డ్స్ బద్దలు కొడతాడు అని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేసారు. రజనీకాంత్, నాగార్జున, ఉపేంద్ర, అమిర్ ఖాన్, సౌబిన్ షాహిర్ లాంటి స్టార్స్ నటించిన కూలీ మొదటి రోజుతో పాటు- రెండవ రోజు కూడా భారీ స్థాయిలో అడ్వాన్స్ బుకింగ్స్ రాబడుతోంది.




# హరిహర వీరమల్లుకు నష్టాల దెబ్బ జిఎస్టీ కోసం బయ్యర్ల ఆందోళన

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కనబెడితే ఈ మూవీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేకపోయింది అనే విషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్ లో మొదలైంది.విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు- సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18 కోట్లు- చెల్లించాల్సి ఉంటుంది. సినిమా విడుదలై హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు. కానీ ఫ్లాప్ అయితే బయ్యర్లతో పాటు- నిర్మాతలలో కూడా ఈ విషయంపై ఆందోళన ఉంటుంది. ఇక ట్రేడ్ వర్గాల ప్రకారం.. సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని నిర్మాతే భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ విషయంపై బయ్యర్లు నిర్మాతలు కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తుంది. ఈ సినిమా విడుదలకు ముందు కూడా ఎటు-వంటి బజ్ లేకపోవడంతో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ప్రమోషన్స్‌లో పాల్గొనమే కాకుండా ఇచ్చిన రెమ్యూనరేషన్‌లో కొంచెం వెనక్కి ఇచ్చినట్లు- వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయినా కూడా ఈ సినిమా అనుకున్న స్థాయిలో వసూళ్లను రాబట్టలేదు. ఇలాంటి పరిస్థితుల్లో జీఎస్టీ భారం కూడా నిర్మాతపై పడితే అది ఇంకా కష్టంగా మారే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే హరిహర వీరమల్లు డిజాస్టర్‌తో సగం కుంగిపోయిన నిర్మాత రత్నం జీఎస్టీ విషయంలో ఎలా స్పందిస్తాడు అనేది ఆసక్తికరంగా మారింది.

# కూలీకి మిశ్రమ స్పందన

## లోకేశ్ తదుపరి ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం




రజినీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ కూలీ, భారీ అంచనాల మధ్య ఆగస్టు 14న రిలీజ్ కాగా, ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. క్రిటిక్స్, ఆడియన్స్ అభిప్రాయం ప్రకారం, 'లియో' కంటే కూడా వీక్ మూవీగా 'కూలీ' నిలిచింది. సినిమాకు సంబంధించిన కథ, స్క్రీన్‌ప్లే, ఎమోషనల్ కంటెంట్ లోపించడం వల్ల సినిమాలో లోకేశ్ మార్క్ కనిపించలేదని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 'కూలీ' చూసిన అనేక మంది అభిమానులు, నెటిజన్లు ఇది నిజంగానే లోకేశ్ కనగరాజే దర్శకత్వం వహించిన సినిమానా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వరుస హిట్లతో దూసుకెళ్లిన లోకేశ్‌కు, ఈ సినిమా మొదటి పెద్ద ఫ్లాప్ అయ్యిందని అనలిస్టులు పేర్కొంటున్నారు. కూలీ' విడుదలకు ముందు ప్రభాస్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు లోకేశ్ కనగరాజ్‌తో సినిమా చేయాలనే ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో 'ఖైదీ 2' తర్వాత సినిమా ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అలాగే, 'పెద్ది' తర్వాత రామ్ చరణ్ కూడా లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ లో ఓ సినిమా చేయనున్నట్టు- టాక్ వినిపించింది. కానీ 'కూలీ' ఫలితం వెలుగు చూడగానే ఈ ప్రాజెక్టులపై సస్పెన్స్ నెలకొంది. ఫామ్‌లో లేని దర్శకుడితో సినిమాలు చేసి రిస్క్ చేయకూడదనే ఆలోచనతో ఇద్దరూ వెనకడుగు వేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఫలితాలతో సంబంధం లేకుండా లోకేశ్ కనగరాజ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' ను త్వరలో సెట్స్ పైకి తీసుకెళ్లనున్నాడు. కార్తీ హీరోగా రూపొందే ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలున్నాయి. కానీ 'కూలీ' ఫలితంతో అది ఎలా రూపుదిద్దుకుంటుందో చూడాలి.




# ఓటిటిలోకి వచ్చేస్తున్న సార్ మేడమ్

విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ నటించిన తాజా చిత్రం 'తలైవా తలైవి'. దీన్ని తెలుగులో 'సార్ మేడమ్' పేరుతో విడుదల చేశారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ కథ.. ఇప్పుడు ఓటీటీలో వినోదం పంచేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఆగస్టు 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యోగిబాబు, రోషిని హరిప్రియన్ తదితరులు నటించారు. కథేంటంటే.. ఆకాశవీరయ్య (విజయ్ సేతుపతి) చేయి తిరిగిన పరోటా మాస్టర్. సొంత ఊళ్లోనే కుటుంబంతో కలిసి హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. వీరయ్య కోసం పక్క ఊళ్లో ఒక సంబంధం చూస్తారు. ఆ అమ్మాయి పేరు రాణి (నిత్యా మేనన్). పెళ్లి చూపుల్లోనే ఆమెపై మనసు పారేసుకుంటాడు. తొలుత వీళ్ల పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించినా.. ఆ తర్వాత వాళ్ల కుటుంబ నేపథ్యాల గురించి నిజం తెలిసి ఆ సంబంధం వద్దనుకుంటారు. కానీ, అప్పటికే పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన వీరయ్య, రాణి పెద్ద వాళ్లను కాదని పారిపోయి పెళ్లి చేసుకుంటారు. కొత్తలో వాళ్ల వైవాహిక జీవితం సాఫీగానే సాగినా.. ఆ తర్వాత నుంచి గొడవలు మొదలవుతాయి. అవి ఓ దశ దాటాక చినికి చినికి గాలి వానలా మారి.. ఇరు కుటుంబాల గొడవగా మారుతుంది. దీంతో ఆకాశవీరయ్య – రాణి విడాకులు తీసుకునేందుకు సిద్ధపడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు నాయకానాయికల దాంపత్య జీవితంలో గొడవలకు కారణమేంటి? వారిద్దరూ తిరిగి ఒక్కటయ్యారా అన్నది చిత్ర కథ.

## 'అమ్మ' ప్రెసిడెంట్‌గా శ్వేతా మేనన్.. తొలి నటిగా రికార్డు



అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ) అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఎన్నికయ్యారు. ప్రత్యర్థి దేవన్‌పై గెలిచిన ఆమె.. 'అమ్మ' ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తొలి నటిగా రికార్డు నెలకొల్పారు. లక్ష్మీ ప్రియ ఉపాధ్యక్షురాలిగా, కుక్కు పరమేశ్వరన్ జాయింట్ సెక్రటరీగా, అన్సిబా హాసన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొచ్చిలో ఓటింగ్ జరిగింది. ఫలితాలను సాయంత్రం వెల్లడించారు. 506 మంది సభ్యులకు ఓటు హక్కు ఉండగా 298 మంది ఓటేశారు. ప్రముఖ నటులు కొందరు ఓటు వేయలేదని సమాచారం. 31 ఏళ్ల క్రితం 'అమ్మ' ప్రారంభమైంది. ఎం.జి. సోమన్, మధు, మోహన్‌లాల్ తదితరులు ప్రెసిడెంట్‌గా పని చేశారు. పలువురు నటులు, దర్శకులపై నటీమణులు చేస్తున్న లైంగిక ఆరోపణల నేపథ్యంలో నైతిక బాధ్యతగా 'అమ్మ' అధ్యక్ష పదవికి అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ గతేడాది రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో, 2027లో నిర్వహించాల్సిన ఎన్నికలను ఈ ఏడాది నిర్వహించారు. కొన్ని రోజుల క్రితం శ్వేతా మేనన్‌పై ఓ కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో ఆమె గెలుస్తారా? లేదా? అన్న ఉత్కంఠ మలయాళ చిత్ర పరిశ్రమలో నెలకొంది. 1994లో 'ఫెమినా మిస్ ఇండియా ఏషియా పసిఫిక్'గా నిలిచిన శ్వేతా మేనన్ 'అనస్వరం'తో నటిగా మారారు. ఆ తర్వాత '100 డిగ్రీ సెల్సియస్'లాంటి మలయాళ మూవీస్‌తోపాటు టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ నటించారు. తెలుగులో 'ఆనందం'లో ప్రత్యేక గీతంలో మెరిసిన శ్వేత.. 'జూనియర్స్', 'రాజన్న' తదితర సినిమాల్లో సందడి చేశారు.

# కూలీని డామినేట్ చేస్తున్న వార్ 2




రెండు బిగెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలైన వార 2, కూలీ సినిమాలు భారీ అంచనాలు మధ్య థియేటర్స్ లో అడుగుపెట్టాయి. కానీ రెండు ఒక రకమైన టాక్ తెచుకున్నాయి. రెండు సినిమాలలో కథ, కథనాలు ఆశించిన మేర లేవు. కూలీ ప్యూర్ మాస్ యాక్షన్ సినిమాగా తెరకెక్కగా వార్ 2 స్పై యాక్షన్ సినిమాగా తెరకెక్కింది. అయితే ఈ రెండు సినిమాలకు నెగిటివ్ టాక్ అంతగా పనిచేయలేదని చెప్పాలి. ఉదయం ఆటలు నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా కూడా ఫస్ట్, సెకండ్ షోలు హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టాయి రెండు సినిమాలు. తొలి రోజు సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కూలీ డామినేషన్ చూపించింది. బుక్ మై షో లో గంటకు 34 వేల టికెట్స్ తో దూసుకెళ్ళింది. అలాగే వార్ 2 కు 32 వేలకు పైగా బుకింగ్స్ తో జోరు చూపించింది. అయితే సెకండ్ షోస్ నుండి వార్ 2 లీడ్ తీసుకుంది. నేడు రెండవ రోజు వార్ 2 గంటకు 62.44 వేల టికెట్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కూలీ 39.47 వేల బుకింగ్స్ తో డే 2 ని సాలిడ్ గా స్టార్ట్ చేసింది. మొదటి రోజు ఎన్టీఆర్ సినిమాను రజిని సినిమా డామినేట్ చేయగా రెండవ రోజు రజనీ సినిమాను ఎన్టీఆర్ సినిమా పూర్తిగా డామినేట్ చేసింది. అయితే మేజర్ కాంట్రిబ్యూషన్ హిందీ లాంగ్వేజ్ నుండి ఉండడం గమనార్హం. నేడు ఇండిపెండ్స్ డే పబ్లిక్ హాలిడే కావడంతో రెండు సినిమాలను చూసేందుకు ఆడియెన్స్ థియేటర్స్ కు క్యూ కడుతున్నారు. రాబోయే రెండు రోజులు కూడా వీకెండ్ కావడం రెండు సినిమాలకు కాస్త అడ్వాంటేజ్.